బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- వాడవాడలా బీఆర్ఎస్ కార్యకర్తల ప్రచారం
- సంక్షేమ పథకాలు వివరిస్తూ ఓటేయాలని అభ్యర్థన
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దానం

బంజారాహిల్స్/ఖైరతాబాద్, నవంబర్ 7: గులాబీల జెండలో రామక్కా..అంటూ వాడవాడలా పాటల హోరు.. జై తెలంగాణ నినాదాల జోరుతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా కార్యకర్తలు బస్తీలు, కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ, ఖైరతాబాద్, సోమాజిగూడ,హిమాయత్‌నగర్, బంజారాహిల్స్ డివిజన్ల పరిధిలోని బస్తీల్లో వందలాదిమంది కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత అందించనున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వెళ్లి వివరిస్తున్నారు. జూబ్లీహిల్స్ డివిజన్‌లోని గౌతమ్‌నగర్, భగత్‌సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ ఆధ్వర్యంలో వందలాదిమంది కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు. రూ.400కే గ్యాస్ సిలిండర్ వస్తుందని వివరించారు. బీఆర్ఎస్ నాయకులు మామిడి నర్సింగరావు, భగత్‌సింగ్ కాలనీ అధ్యక్షుడు వెంకటస్వామితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో పలు బస్తీల్లో నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు. గురుబ్రహ్మనగర్ బస్తీలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు వనం సంగీత యాదవ్ సూచించారు.అమీర్‌పేట్ మార్కెట్ వద్ద ఉన్న ఆమె కార్యాలయంలో బూత్ స్థాయి మహిళా కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పి. నాగరాజు, వనం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ్‌నగర్‌లో ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్, డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తదితరులు

ప్రేమ్‌నగర్‌లో దానంకు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఖైరతాబాద్‌లో మరోసారి గులాబీ జెండా ఖాయం

అబద్ధపు మాటలు, తప్పుడు ప్రచారాలతో ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా ఖైరతాబాద్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రేమ్‌నగర్‌కు వచ్చిన దానం నాగేందర్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి భారీ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో పోటీచేస్తున్న వ్యక్తులు, వారి వ్యవహారశైలి ఎలాంటితో ప్రతి ఒక్కరికీ తెలుసు అని ఎవరెన్ని మాటలు చెప్పినా బీఆర్ఎస్ పార్టీపట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని ఎవరూ మార్చలేరన్నారు. నియోజకవర్గంలో ఏదో ఒకరకమైన సంక్షేమ పథకాలు అందుకోని కుటుంబం లేదని, డిసెంబర్ 5తర్వాత పెండింగ్‌లో ఉన్న అన్ని పథకాలను లబ్ధిదారులకు అందించే బాధ్యత తనదే అన్నారు.

ఫిలింనగర్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్యాస్ సిలిండర్‌ను చూపిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గురుబ్రహ్మనగర్ బస్తీలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్‌నాయక్‌తో పాటు బస్తీవాసులు

బూత్ స్థాయి కార్యకర్తలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సంగీత యాదవ్

భగత్‌సింగ్ కాలనీలో భారీఎత్తున ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే రూ.5వేల ఫించన్ వస్తుందని అవ్వకు వివరిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

నేడు దానం నాగేందర్ నామినేషన్

బంజారాహిల్స్, నవంబర్ 7: ఖైరతాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ మంగళవారం తమ నామినేషన్ వేయనున్నారు. లక్డీకాపూల్‌లోని ద్వారకా హోటల్ నుంచి ఖైరతాబాద్ బడా గణేష్ చౌరస్తా, రైల్వే గేట్ మీదుగా ఖైరతాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయం దాకా భారీ ర్యాలీతో వచ్చి దానం నాగేందర్ నామినేషన్ వేయనున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొననున్నారు.

'మిల్లర్లపై చర్యలు తీసుకోండి'

హిమాయత్‌నగర్,నవంబర్7: రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కన్సల్టేటివ్ కమిటీ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు సత్యమూర్తి తెలిపారు.మంగళవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై,ఎఫ్‌సీఐలోని కొంతమంది అధికారుల సహకారంతో మిల్లర్లు వేల కోట్ల ధాన్యంను ఇతర దేశాలకు,రాష్ట్రాలకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.వేల కోట్ల కుంభకోణం జరగడం వల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయానికి గండి పడుతుందన్నారు. ఈ విషయంపై కొంతమంది మిల్లర్లను నిలదీయగా తమను సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో సభ్యులు బూర సురేందర్‌గౌడ్,మహ్మద్ రిజ్వాన్,గౌతమ్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం తుకారాంగేట్

నూతన అధ్యక్షుడిగా శ్రీకాంత్

అడ్డగుట్ట, నవంబర్ 7 : ఆర్యవైశ్య సంఘం తుకారాంగేట్ నూతన అధ్యక్షుడిగా అడ్డగుట్టకు చెందిన నాగబండి శ్రీకాంత్ గుప్తా నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎమ్.శ్రీకాంత్ గుప్తా, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్, కోశాధికారిగా నాగబండి శ్రీనివాస్, నూకల నర్సింగారావు, కార్యదర్శులుగా శ్రీనివాస్, అశోక్, శివకుమార్‌ఉ నియామకమయ్యారు. సంఘం అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు.

ఆకాశవాణి విశ్రాంత ఉద్యోగి

వలేటి గోపిచంద్ జీవితం స్ఫూర్తిదాయకం

' ఓ అన్వేషి ప్రయాణం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఘంటా చక్రపాణి తదితరులు

ఖైరతాబాద్, నవంబర్ 7 : ఆకాశవాణి విశ్రాంత ఉద్యోగి వలేటి గోపిచంద్ జీవితం స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. రైతు నేస్తం పబ్లికేషన్ ద్వారా రచ్చ సుమనస్పతి రెడ్డి, నారపురెడ్డి విజయరాఘవరెడ్డి, చెన్నూరి సీతారాం బాబు సంపాదకత్వంలో వెలువడిన ' ఓ అన్వేషి ప్రయాణం' పుస్తకాన్ని ఖైరతాబాద్ హిందీ ప్రచార సభ కాంప్లెక్స్‌లోని ఎంవీ పాపన్న గుప్తా ఆడిటోరియం వేదికగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డైరెక్టర్ (అకాడమిక్), డీన్ (ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్) ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఆవిష్కరించారు. రైతు నేస్తం చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు గోపీచంద్‌తో ఉన్న అనుభవాన్ని పంచుకున్నారు. గోపీచంద్‌తో తనకు మూడు దశాబ్దాల అనుభవం ఉందని ఘంటా చక్రపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డీవీ రామకృష్ణారావు, సాహితీ విమర్శకులు డాక్టర్ మల్లెగోడ గంగా ప్రసాద్, వజ్రాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, ఎంఐఎం నేతలు

బంజారాహిల్స్,నవంబర్ 7: జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్, ఎంఐఎం కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధితో పాటు మ్యానిఫెస్టోలోని అంశాలకు ఆకర్షితులై తామంతా పార్టీలో చేరారని ఎమ్మెల్యే మాగంటి తెలిపారు. పార్టీలో చేరినవారిలో ముదసిర్, షాబాజ్ తదితరులు పాల్గొన్నారు.